# "స్వప్న" సాకారం

మీరు మీ జీవితాలను సరైన మార్గదర్శనం చేసేటటువంటి మహనీయులైన గొప్ప గొప్ప గురువుల యొక్క జీవన విధానం పట్ల మీకు సరైన అవగాహన లేదు. మీరు భారతీయులు కావాలనుకుంటే, ఇలా జీవిస్తే మాత్రం భారతీయులు కాలేరు. కనీసం మేము మనుషులము అనే మాట చెప్పుకోవటం కూడా కష్టమవుతుంది. ఎందుచేతనంటే– మీరు జీవిస్తున్నారు అందులో సందేహమేమి లేదు. కాని ఇప్పుడు మీ జీవనవిధానం ఎలా వుందంటే సమాజంలో జీవిస్తున్న సోషల్ యానిమల్స్ లాగవున్నది (సమాజంలో వున్న జంతువులు) ఇలాంటి మాటలు అంటున్నాని నామీద కోపం తెచ్చుకోకండి. కాని నిజానికి మనం జంతువులమే. కాని మనుషులలో కొంతమందికి తాము ఈ సమాజంలో వున్న జంతువులమే అని తెలుసు. చాల మందికి అది కూడా తెలియదు. చాలా ముఖ్యమైన విషయం చెప్తున్నాను. కనుక జాగ్రత్తగా అర్థంచేసుకోండి. మీ శరీరంలోనే మూడు శరీరాలు వున్నాయి. అందులో

**ఒకటి భౌతిక శరీరం:–** ఈ భూమి మీద వున్న భౌతిక శరీరధారులందరికీ ఒకే విధమైన కాలగమనముంటుంది. ఎక్కువవుండదు, తక్కువ వుండదు. ప్రతి ఒక్కరికి రోజుకు 24నాలుగు గంటల కాలాన్ని ఇవ్వబడుతుంది అనే విషయం అర్థమయ్యిందా మీకు? మరి ఈ 24గంటల కాలాన్ని నీవు ఎలా ఉపయోగించుకుంటావు? అనేదానిని బట్టి నీ వ్యక్తిత్వం నిర్ణయించబడుతుంది. ఈ 24గంటల సమయము మహామహా గొప్ప గురువుల దగ్గరనుంచి, అతి సామాన్యుని వరకు ఒకే విధంగా వుంటుంది. నేను మిమ్మల్ని మరల ఎప్పుడు కలుస్తాను అంటే– మీరు గాయత్రి మహావిజ్ఞాన్ మూడు భాగాలను క్షుణంగా చదివితేనే నేను మిమ్మల్ని మరల కలుస్తాను. గురువుగారు మనకు అందించిన గాయత్రి మహావిజ్ఞాన్ చదవలేకపోతే ఇక మీరెందుకు పనికొస్తారు? దీనికి మీరు టైమ్ ఎంత తీసుకున్నా ఫరవాలేదు. కాని ఈ మూడు భాగాలను మాత్రం పూర్తిచెయ్యాలి. ఎందుకు ఈ గాయత్రి మహావిజ్ఞాన్ చదవమంటున్నాను మిమ్మల్ని? దీనిలో మూడు లెవల్స్ వున్నాయి. తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్య ధిమహి, ధియోయోన: ప్రచోదయాత్. అనే మూడు లెవల్స్ వున్నాయి. ఈ మూడు స్థాయిలు మీ జీవితాలలో చాలా ఉపయోగపడాతాయి.

ఇక్కడ నేను ముందుగా జాగృతావస్థ గురించి చెప్తున్నాను. భౌతిక జీవితంలో మనకు ఎంత టైమ్(కాలము) వుంటుంది? ఎవరికైనా సరే 24గంటల కాలమే వుంటుంది. కాని మన గురువుగారు శ్రీరామశర్మఆచార్య మనకు ఏం చెప్పారు? నేను ఈ 24నాలుగు గంటల కాలాన్ని 5రెట్లు 24×5=120గా చేసుకుని (ఆస్పీడ్) జీవించాను అని. మరి మీరో! చాలా సీరియస్‌గా చెప్తున్నాను. ఇదంతా ఎందుకు చెప్తున్నాను? నా వాళ్ళందరూ ఆ లెవల్‌కి చేరుకుని, ఆ స్థాయిలో జీవించాలని నేను కోరుకుంటున్నాను కనుక. యుగసంధి అనేది ఎప్పుడో కాని జరగదు. దాని గొప్పతనాన్ని గురించి మీకు నేను ఎంతగా చెప్పినా తెలియటంలేదు, దానిని పట్టించుకోవడంలేదు. ఈ యుగసంధి కాలం షుమారు 17లక్షల కాలం తరువాత కాని రాదు. కనుక మీరు ఏం చెయ్యాలన్నా మీకు ఇదే తగిన సమయము. ఈయుగసంధి కాల పరిమితి దాదాపు 100 సవత్సరాలు వరకు వుంటుంది. అంటే ఇంకా మనకు 89సంవత్సరాల సమయము వున్నది. ఈ సంధికాలంలో మీరు చాలా చాలా విషయాలను నేర్చుకోవచ్చు. అంటే మీరు ఈ సమయంలో చేసిన ప్రతి పని కూడా మీ కర్మలో 18లక్షల సంవత్సరాల పని జరుగుతుంది. అన్ని రెట్లుగా మీరు చేసిన ప్రతి పని ఎదుగుతుంది! కనుక గురువుగారు మనకు అందించిన ఈ గాయత్రిమహావిజ్ఞాన్ చదివి అర్థచేసుకుంటే తప్ప వేరే దారిలేదు.

తరువాత మీ ఇష్ట మరి. బాంబేలో ఆ మధ్య గ్యాస్ లీక్ దుర్ఘటన జరుగుతున్న సమయంలో గాయత్రి యజ్ఞం చేసుకుంటున్న ఒక కుటుంబం ఆ కాలుష్యాన్నించి ఎలా బయటపడినదో మీకు తెలుసుకదా? మీకు అంతకంటే వేరే ఋజువులు కావాలా? ప్రస్తుతం అలాంటి విషమపరిస్థితే మీకు ఎదురుగా వున్నది. మీరు ఈ గాయత్రి మంత్రం, గాయత్రీ యజ్ఞాలతోనే ఈలాంటి విపత్తులనెన్నింటినైనా  ఎదుర్కొనవచ్చు. గాయత్రి మంత్రం అంటే ఓం భూర్భువ: స్వ: తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్। కాదు. ఆ మంత్రం యొక్క ఫార్ములాని మీరు పట్టుకోగలగాలి. నేను జాగృతావస్థ గురించి చెప్తున్నాను.

సాధారణంగా మీరు డిగ్రీ చదవాలన్నా, లేక పీ.జీ చేయాలనుకుంటున్నారనుకోండి. అప్పుడు మీరు ఏం చేయ్యాలి? ఆ చదువులకు సంబంధించిన కాల పరిమితి ఇన్ని సంవత్సరాలని వుంటుంది కదా? ఆ విధంగానే ఆ చదువులు పూర్తిచేస్తారు కదా. తరువాత ఏం చేస్తున్నారు? ఇతరులకు నౌకరుగా, బానిసగా జీవిస్తారు. మీరు ప్రొద్దున 9గంటల నుంచి సాయంత్రం 5 దాక అంటే దాదాపు 7,8 గంటల మీ అముల్యమైన కాలన్ని మీ ఆఫీసరు కు ఇచ్చారు. అంటే ఆ 7,8గంటల కాలము మీది కాదు. ఇతరులకు ఇచ్చేశారు. దానికి ఆ ఆఫీసరు తనకు కావలసినది మీ దగ్గరనుంచి తీసుకుని, మీకు  ప్రతిఫలంగా నెలకు ఇంతని డబ్బు ఇస్తున్నాడు. కాని మీకు ఈ ఫార్ములా తెలుసా? ధనము=ప్రాణము అని. ప్రాణము అంటే ధనము. దాని గురించి మీకు ఇప్పుడు వివరంగా చెప్పటం కుదరదు. మీరు ఒక 30రోజుల పాటు  మీకున్న 7,8 గంటల కాలాన్ని ఇస్తే, మీకు అది డబ్బు (ప్రాణము)రూపంలో వస్తుంది. అంటే మీరు మీ ప్రాణాన్ని ఇతరులకు ఇచ్చారన్నమాట! నేను ఇక్కడ ఎవ్వరిని తప్పు పట్టటం లేదు. విషయం చెప్తున్నాను. గాయత్రిని ఎందుకు చేయాలో చెప్తూ ఇది చెప్తున్నాను. నేను ఏమి చెప్పినా, ఎంత తిప్పితిప్పి చెప్పినా మళ్ళీ గాయత్రీ దగ్గరకే వస్తాను.

ఇప్పుడు **"మూర్తీభవించిన శ్వాశ్వత, సనాతన, నిత్య, నూతన సంస్కృతి శ్రీరామశర్మ ఆచార్య"** గురువుగారి పుస్తకం తీసుకోండి. దీనిగురించే నేను మీకు ఈ క్లాసు చెప్తున్నది. ఈ పుస్తకాన్ని  నేను మీ అందరికి నా కానుకగా అందజేస్తున్నాను. మీ జీవితంలో 24గంటల సమయంలో ఒక 7,8 గంటల కాలాన్ని (ప్రాణశక్తిని)మీరు ఇచ్చేశారు. దానికి బదులుగా అతను మీకు ఇంతని డబ్బు ఇస్తున్నాడు. ఆ డబ్బును మీరు మీ జీవితంలో మీకున్న బాధ్యతలను నిర్వహించడానికి వినియోగించుకుంటున్నారు. మరి జీవితం గడపటానికి డబ్బుకావాలి కదా? అందుచేత నేను మీరు ఆఫీసులకు వెళ్ళవద్దు, మీరు పనిచేయవద్దు అని అనటంలేదు. తరువాత మిగిలిన కాలంలో మీరు కనీసం 5,6గంటలు పడుకుంటారా? మీరు ఇంకా మిగిలిన కాలము 10గంటలు. అంటే మీ చేతిలో పూర్తిగా 10గంటల కాలం (ప్రాణశక్తి) వున్నది. మరి ఈ 10గంటల కాలాన్ని మీరు ఎలా ఉపయోగిస్తున్నారు? ఎదుటవాడి మేలు కొరకు ఏమైనా చేస్తున్నారా? అనేది మీలో ఎవరన్నా ఆలోచిస్తున్నారా? ఆ 10గంటల కాలాన్ని మీరు దేనికి ఉపయోగించటంలేదు.

సరే దీని సంగతి వదిలేద్దాం. తరువాత మీకు ఇంకొక శరీరం వున్నది. దానిని సూక్ష శరీరం అంటాం. సాధరణంగా మనకు కలలు వస్తుంటాయి కదా. ఒక కలలో ఒక 50సంవత్సరాల అనుభవాన్ని కలను కంటారు. మెలుకువ రాగానే మీరు కనిన కల రెండు నిముషాలే అని తెలిసిన కూడా దానితాలుకా అనుభం మీకు అనంతంగా వుంటుంది. ఈ కలలో వున్న మ్యాజిక్ ఏమిటో తెలుసా మీకు? మీరు కన్న కల రెండు,మూడు నిమిషాలే అయినా కూడా మీ జీవితం కొన్ని వేల సంవత్సరాలు ముందుకు వెళుతుంది. ఆ

కలలో మీరు నవ్వుతారు, ఏడుస్తారు, కొట్టుకుంటారు. ఎందరినో కొత్తకొత్తవారిని కలుసుకుంటారు, ఏమేమో చేస్తారు. ఇదంతా రెండు నిముషాల కలలోనే చేస్తారు మీరు. కాని నిజానికి మీరు కన్న ఈ కల కేవలం రెండు మూడు నిముషాలేనా? మీకు తెలియదు పరిణామక్రమంలో మీరు ఎంత ముందుకు మీరు వెళ్ళారో! మీరు భౌతిక జీవితంలో చేయలేనిది కలలో రెండు నిముషాలలో (స్వప్నస్థితి)చేసేస్తే! ఒక సైంటిస్ట్ తన కలలో 20వేలసంవత్సరాల పనిని పూర్తిచేసి తరువాత నిద్రలేచాడు. అతను నిద్రలేచిన తరువాత ఆ 20వేలసంవత్సరాల అనుభూతి అతని అనుభవంలోకి వస్తుంది కదా. దానికి ఎంత టైమ్ పట్టింది? ఒక్క నిషమేగా! నేను చెప్తున్నది అర్థమవుతున్నదా మీకు? మీరు కనుక కరెక్ట్‌గా జీవించ దలుచుకుంటే ఈ డ్రీమ్స్‌ని మీ జీవితాలలో మీరు ఉపయోగించుకోవచ్చు. కాని మీలో చాలామందికి ఈ డ్రీమ్స్‌ను (స్వప్నస్థితి) కరెక్ట్‌గా ఉపయోగించుకోవడం రాదు. ఈ డ్రీమ్స్ వలన మీ వ్యక్తిగత జీవితం స్పీడ్‌గా ముందుకు వెళ్ళవచ్చు. ఈ కలలు భూత, వర్తమాన, భవిషత్తులోని కర్మలను (పాస్ట్, ప్రజెంట్, ఫ్యూచర్,) సూచిస్తాయి. ఈ కలలో మీరు కొన్ని వేలసంవత్సరాలను ఉపయోగించుకోవచ్చు. స్వప్న స్థితి అంటే అది. ఒక్క విషయం గుర్తుంచుకోండి. ఈ కలలో జరిగే సంఘటనలలో కొన్ని లక్షలాది మందిని మీరు చూస్తున్నా యాక్చ్యువల్‌గా అందరూ వాళ్ళే తప్ప ఇంకకొడు ఎవడు లేడక్కడ. నీ పక్కనున్న వాడుకూడా నీ కలలోకి రాలేడు. కలలో ఏవేవో సంఘటనలు జరిగిపోతుంటాయి. నిజమైన భారతీయులకు ఇదంతా తెలుసు. కాని ఇప్పటివారికి తెలియదు. వాటిని ఎవరు తయారు చేసారో తెలియదు కాని అవ్వన్నీ మనమే తయారు చేసుకున్నామని అనుకుంటున్నాము. అది ఫేక్ట్ (సత్యమే) కదా?

మన పూజ్యగురువుదేవులైన శ్రీరామశర్మ ఆచార్య గారి మాతృమూర్తి గురువుగారికి జన్మనివ్వటానికి ముందు తొమ్మిది నెలల సమయంలో ఆమెకు వచ్చిన 9కలల గురించి చెప్తూ మీకు, ఈ స్వప్నస్థితి గురించి చెప్తున్నాను. ఈ స్వప్నస్థితి తరువాత మరొక స్థితి వున్నది. అదే నిద్రా స్థితి. ఆ స్థితిలో బ్లాంక్ (శూన్యము). ఇవి మూడు జాగృత, స్వప్న, సుషుప్తి దీనినే నిద్రా స్థితి అని కూడా అంటారు. ఈ మూడు స్థితులు మీకు వున్నాయా లేవా? ఈ మూడింటిని ఎలా ఉపయోగించుకోవాలో చేప్పే ఫార్ములాయే గాయత్రి. ఆ విషయం మీరు గుర్తుంచుకోండి. అది గాయత్రి యొక్క గొప్పతనం.

ఓం భూర్భువ:స్వ: తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్। అనే మంత్రానికి అర్థలేదు. అది గాయత్రి యొక్క ఫార్ములా. అందుకే గురువుగారు చెప్తుంటారు– గాయత్రి మంత్రము గబగబ చేసుకుంటూ పోండి దాని అర్థాన్ని మీరు పట్టించుకోకండి. అలా చేసుకుంటూ పోతుంటే ఆ మంత్రమే మిమ్మల్ని ఆ మూడు స్థితులకు (జాగృత, స్వప్న, సుషుప్తి) తీసుకుపోతుంది. ఈ మూడింటిని కలిపి వుంచే స్థితి వున్నది. అదే తురీయస్థితి (సమాధిస్థితి) అంటారు. అందుచేతనే మీరు గాయత్రి మంత్రార్థాన్ని పట్టించుకోకండి. ఆ మంత్రం తాలుకు వైబ్రషన్స్ (తరంగాలు)ను పట్టుకోండి. కాని మీరు జపం చేస్తూ మత్తులోకి వెళ్ళకండి అది తప్పు. అందుకే దీనిని జపయజ్ఞము అని అన్నారు. దీని గురించి కూడా ఆ 9నెలల కలలో పుస్తకంలో వివరంగా వున్నది. పరమపూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య ఆ వైబ్రేషన్స్‌లో రోజుకు ఆరున్నర గంటలు పాటు వుండేవారు. చివరకు పట్టుకున్నారు. కాని మీరు ఆయన లాగా అన్ని గంటలు గాయత్రి మంత్రం చేయనక్కరలేదు. దానికి మీకు సులభమైన మార్గం చెప్పాను. గురువుగారి స్వరంతో కలిపి చేసుకోమని. గాయత్రి మంత్రంలో ఒక పెద్ద ప్రాబ్లం వున్నది. ధియోయోన: ప్రచోదయాత్. నా –అంటే మనము, మేము,

అంటే సామూహికంగా అని అర్థము. అందుచేత నీవు ఒక్కడివి కూర్చుని చేస్తే లాభంలేదు. సామూహికంగా కలిసి చేయవల్సిందే. ఎంత సేపు చెయ్యాలి? ఒక్క ఐదు నిముషాలు మనస్సు పెట్టి గాయత్రి మంత్రం చేస్తే చాలు.

రామాయణంలో రాముడిని నది దాటించిన గుహుడు గతజన్మలో ఒక ఋషి కుమారుడు. తండ్రి ఇంట్లో లేని సమయంలో ఆ దేశపు రాజు ఒక సమస్యతో ఋషి కుటీరానికి వచ్చాడు. రాజు సమస్య తెలిసుకున్న ఋషి కుమారుడు ఎంతో తేలికగా ఆ ఏమున్నది **"మూ**డుసార్లు రామా, రామా, రామా అనుకోండి" మీ సమస్య ఖచ్చితంగా తీరుతుంది అని రాజుతో చెప్పాడు. తరువాత ఆ రాజుకు ఆ సమస్య తీరిపోయింది. కొంత కాలనికి ఆ రాజు ఎన్నో బహుమతులతో ఆ కుటీరానికి వచ్చి, ఆ ఋషితో ఇలా అన్నాడు– మీరు సమయానికి లేకపోయినా కూడా మీ కుమారుడు నాకు తరుణోపాయం చెప్పి, నన్ను సమస్య నుంచి కాపాడారు అని, రాజు సంతోషంతో ఆ ఋషితో అన్నాడు. రాజు వెళ్ళిన తరువాత ఆ ఋషి కుమారుడిని పిలిచి, చాచి చంపమీద కొట్టి, ఏరా నీవు మూడు సార్లు రామా అనుకోమని ఎందుకు చెప్పావు? ఒక్కసారి రామా అనుకోమని చెప్పవచ్చు కదా అని కోపంతో అన్నాడు. అంటే ఆ రామ అనే మహామంత్రం అంత శక్తి వంతమైనది అనేగా అర్థం! తరువాత ఆ ఋషి కుమారుడే త్రేతాయుగంలో గుహుడుగా జన్మించాడు. మీరు ఐస్‌క్రీమ్ కొనుక్కున్నారు. అప్పుడు దాని వెల ఎంతుందో అంతే ఇస్తారా, లేక నాల్గింతలు కలిపి ఇస్తారా? అలా ఇవ్వరు కదా! దాని ఖరీదు ఎంత వున్నదో అంతే ఇస్తారు. అలానే గాయత్రి మంత్రము మనస్సు పెట్టి ఒక్క సారి చెప్తే చాలు. ఇదీ మొదటి కండీషన్. ఎక్కువ జపాలు చేస్తూ కూర్చోవద్దు. ఇదంతా **నేను ఎందుకు చెప్తున్నానంటే– బుద్ధుడు, శ్రీకృష్ణుడు, పరమపూజ్య గురుదేవులు లాంటి గొప్పగొప్పవారి పుట్టుకకు ముందే వారి తల్లికి జరగబోయేది స్పష్టంగా కనిపిస్తుంది. అంటే వారి పుట్టుకకు ముందే ఏం జరగాలో నిర్ణయమై వుంటుంది. ఇక తరువాత జరగవల్సినది ఏమి వుండదు. వారి తల్లి కలలో ఏం చూసిందో, వారి జీవితాలు అలానే జరుగుతాయి. అందుచేతనే కలలకు అంత విలువ వుంటుంది. కలలను సవ్యంగా ఉపయోగించుకోవటం అనేది ఒక్క తల్లికే పరిమితం కాదు అర్థంచేసుకుంటే, మీకు కూడా వుంటుంది.** **పేజీనెంబర్ 6లోచూడండి.**

### 3. దివ్యమూర్తి భవ్యావతరణము.

**మొదటి నెలలో ఆ మాతృమూర్తి యమునా నదికి వెళ్ళినది. యమునా నదిలో చంద్రుడు తేలుతూ, ఈదుతూ కన్పించాడు. అప్పుడు ఆమె తన అరచేతులతో ఆమె చంద్రుణ్ణి తీసుకొని నీటితో సహా త్రాగిన తరువాత ఆమెకు ఆ చంద్రుడే తన గర్భంలోకి దిగి వచ్చినాడనిపించింది.**

**ఈ కలకు మాష్టరుగారి వివరణ:–అ**ది అమ్మ చూచిన కల. ఆవిడ యమునా నదికి వెళ్ళి తన అరచేతులతో నీటిని తీసుకుని నీటిలో వున్న చంద్రుడితో సహా త్రాగివేసింది. తరువాత ఆమెకు ఎలా అనిపించింది? ఆ చంద్రుడే తన గర్భంలో ప్రవేశించాడని అనిపించింది. యమునా అంటే– సూర్యుడు, చంద్రుడు, సుషమ్నా, ఇడ, పింగళ, సుషమ్న నాడులు. పింగళా అంటే యమునా అని కూడా అర్థం. యమునా అంటే సూర్యుడు అని కూడా అర్థం. మన ముక్కుకు కుడివైపు (ఇడ) సూర్యుడు, ఎడమవైపు (పింగళ) చంద్రుడు వుంటారు అది మీకు తెలుసుకదా? అంటే ఆవిడ కుడివైపునుంచి (పింగళ–యముననీరు) శ్వాసతీసుకుని (పింగళ– చంద్రుడు) ఎడమ వైపు నుంచీ శ్వాస వదిలింది. ఇప్పుడు నేను ఏం చెప్తున్నది అర్థమయ్యిందా మీకు? మీరు ఈ 9తొమ్మిది

రోజుల సాధనలో మొదటి రోజు ఈ సాధన చేయ్యాలి. యముననీరు, చంద్రుడు మీ దొసిలిలోకి (లోపలకు) వెళ్ళాలి. (ప్రాణాయామములు) శ్వాస సాధన చేయాలి. అది అంత సులభము కాదు. కాని తెలిస్తే అంత కష్టము కూడా కాదు!

**రెండవ నెలలో ఆమె ఎవరో తన గర్భాశయాన్ని ఒక ఆశ్రయస్థానంగా చేసినట్లు, లోపలికి చూస్తే అందులో భగవంతుని ముఖము కనిపించగా దానిని చూచి ఆశ్చర్యపోయినట్లు కలలో కనపడినది.**

**పరిజనుడి వివరణ:–** అంటే– మొదటి రోజు శ్వాసను నాభివరకు తీసుకెళ్ళగలిగారు. రెండవ రోజు మనలో ఈ సంపూర్ణ సృష్టిని చూడగలగాలి. శ్వాస లేకపోతే జీవించి వుండజాలము కనుక ప్రకృతిని చూడలేము. దానినే లలితా సహస్రనామాలలో **"అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా"** అని అంటారు. ఇది మీరు రెండవ రోజు చేయవలసిన సాధన.

**మాష్టరుగారి వివరణ:–** తరువాత రెండవ నెల కలలో ఏంజరిగింది? ఆమె తన శరీరంలో మొత్తం సంపూర్ణ సృష్టిని చూడగలిగింది. మీరు లోపలకు ఆహారం తీసుకున్నారనుకోండి, అప్పుడు అది కడుపు లోపలకు వెళ్ళి జీర్ణమౌతుంది. ఇలా మీ ఒక్కొరికే జరుగుతుందా లేక అందరికి అలానే జరుగుతుందా? అక్కడ అదే చెప్తున్నది. మీకే కాదు అందరిలోనూ ఇదే విధంగా జరుగుతుందని చెప్తున్నాను. మీరు తీసుకున్న ఆహారం డైజేషన్ అవ్వడానికి మూడు భాగాలు సహాయం చేస్తాయి. అవి లివర్, స్ప్లీన్, పాంక్రియాస్ ఈ మూడింటి సహాయంతో మీరు తీసుకున్న ఆహారం జీర్ణమవుతుంది. ఈ మూడు గాయత్రికి సంబంధించినవే. వీటి వివరణ ప్రస్తుతం చెప్పలేను. డైజేషన్‌కు రెండు అర్థాలను మనము తీసుకోవచ్చు. ఒకటి శరీరానికి తిన్నది అరగపోతే ఇన్‌డైజేషన్ అంటారు. మీరు చదువుతున్నది అర్థకాకపోయినా, నేను చెప్తున్నది అర్థకాకపోయినా దానిని కూడా ఇన్‌డైజేషనే అంటారు! గాయత్రీ మంత్రానికి మూడు పదాలే వున్నాయి. తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి, ధియోయోన: ప్రచోదయాత్। కనుక మనశరీరంలో వున్న లివర్, స్ప్లీన్, పాంక్రియాస్‌కు ఈ గాయత్రి మంత్రానికి చాలా దగ్గర సంబంధం వున్నది. అందుచేత మీరు ఈ మూడంటిని సమన్వయం చేసుకోగలిగితే మీ శరీరంలోని రుగ్మతలన్నీ పోతాయి. ఇదీ రెండవ కలలో వున్న అంతరార్థము.

**ఇక మూడవ నెలలో :– మూడవ నెలలోని స్వప్నంలో ఆమె పెరుగు చిలుకుదామని కూర్చుంటే పెరుగు ముంతలో వెన్నబదులు సూర్యగోళము వస్తున్నట్లుగా కన్పించింది.**

**పరివ్రాజకుని వివరణ:–** ఇది 9రోజుల సాధనలో మూడవ రోజు చేయవలసిన కల. పెరుగు చిలుకుతుంటే, దానిలోని వెన్న దగ్గరదగ్గరగా చేరి, ఒక పెద్దముద్దగా మారుతుంది. అలా చేరిన ఒక్కొక ముద్ద ఒక్కొక సూర్యునిగామారి, బయటకు వస్తున్నాయి. అంటే మీరు మూడవ రోజు ఏ విజ్ఞాన్ని చదువుకోవాలి? భగవద్గీత జ్ఞానయోగంలో సూర్యుని వ్యవస్థ నిర్మాణం గురించి చెప్పబడుతున్నది.

**ఇమం వివస్వతే యోగం ప్రోక్తవాన్ అహమవ్యయమ్।**

**వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఒబ్రవీత్॥ (భగవద్గీత 4 అధ్యాయం–1)**

అర్థం:–దేవాది దైవుడైన శ్రీ భగవానుడు ఇట్లు పలికెను:– నేను నిత్యసత్యమైన ఈ యోగమును సూర్యునికి తెలిపితిని. సూర్యుడు తన పుత్రుడైన వైవస్వతమనువుకు దీనిని భోధించెను. ఆ మనువు తన కుమారుడైన ఇక్ష్వాకునకు ఉపదేశించెను.

**పరిజనుడి వివరణ:–** భాగవతంలోకూడా ఈ విషయం ప్రస్తావించటం జరిగింది. కనుక మూడవ రోజు సాధనలో సూర్యవిజ్ఞానం గురించి మీరు చదువుకోవాలి. కాని ఈ ఒక్కరోజులో సూర్యవిజ్ఞానం మొత్తం వస్తుందా? రాదు కనుక మీరు ఈ 9రోజుల సాధనకు వచ్చే సరికి ఈ సూర్యవిజ్ఞానం గురించి చదువుకుని రావాలి. మూడవ రోజు సాధనలో దాని గురించి ఒకరితో నొకరు చర్చించుకుంటారు. కనుక ఏ విద్యనైనా మీరు ముందుగా దానిని క్షుణంగా చదువుకుని తరువాత ఇక్కడకు వచ్చి, ఒకరితోనొకరు చర్చించుకుంటుంటే, మీకు ఆ విద్య పట్ల చాలా అవగాహన ఏర్పడుతుంది. ఇప్పుడు మనం ఏ విజ్ఞానం గురించి చర్చింటుకుంటున్నాము? సూర్యవిజ్ఞానం గురించి ఆకాశంలో కిరణాలు ఘనీభవించి, పాల సముద్రం ఆ పాలలో నుంచి వచ్చే వెన్నపూస ఎలా సౌరమండలాలుగా (సోలార్ సిస్టమ్) ఏర్పడుతున్నవో ఆ సాధన గురించి మనం చర్చించుకుంటున్నాము.

**మాష్టరుగారి వివరణ:–** అలా అమ్మ మొత్తం సృష్టిని తయారు చేస్తుంది. మరి మీరు అలా ఎందుకు తయారుచేసుకోలేరు. ఈ మూడవ రోజు సాధనలో ఏమిటి? వెన్నను మధించటం. అందరి దృష్టిలో శ్రీకృష్ణుడు వెన్న పట్టుకున్నాడు. వెన్నను తిన్నాడు. మరి ఆయన ఏ వెన్నను పట్టాడో! సూర్యుడు, గ్రహాలు భువనాలు సమస్తలోకాలు బయటకు వస్తున్నాయి. ఇది మూడవ రోజు (నెల) చెయ్యవలసిన సాధన.

**నాలుగవ నెలలో:- ఆమె వాకిట్లో కూర్చుని చేటలో గోధుమలు చెరుగుతుండగా, చేటంతా నక్షత్రాలతో నిండిపోయినట్లుగా కలవచ్చింది.**

**పరివ్రాజకుని వివరణ:–**ఇక్కడ గోధుమలు అంటే భూమికి సంబంధించిన పదార్థము కాదు. శుక్రగ్రహ నుంచి మానవజాతికి ఒక విశేషమైనటువంటి ఆహారం అందజేయవలసిన వచ్చిన పదార్థము. నాల్గొవ రోజు సాధనలో దీనిని మీరు చర్చించుకోండి. మనస్సు ఆహారం వలన ఏర్పడుతుంది. ఈ విషయం మీకు తెలుసుకదా. మనం ఏ విధమైనటువంటి ఆహారాన్ని తీసుకుంటామో ఆ రకమైనటువంటి మనస్సే ఏర్పడుతుంది. భూమి మీద పరిణామక్రమంలో సృష్టి నిర్మించే ప్రజాపతులనుకున్న దానికంటే మానవజాతి చాలా ముందుకు ఎదిగినది. మానవజాతిలోని కొందరు వ్యక్తులు మాత్రమే ఎదిగారు. అందరూ కాదు. ఉదాహరణ:– మానవ జాతిలో అందరికి కంప్యూటర్ రాదు. కొంతమందికే కంప్యూటర్ గురించి తెలుసు. మరి వారికి తగిన విజ్ఞానం (ఆహారం) ఎక్కడనుంచి వచ్చింది? భూమి మీద లేదు. అప్పుడు చాలా ప్రత్యేకమైన రికమెండేషన్‌తో పృథ్వీగ్రహం మీద ఉత్పాదింపబడ కూడనటువంటి పదార్థాలు ఉత్పాదించడానికి అనుమతి ఇవ్వాలంటే ఎంతటి మహా శక్తులు కలిసి పనిచేశాయో మీరు ఊహించుకోండి. ఆ విధంగా గోధుమలు భూమి మీదకు వచ్చాయి. భూమి మీద పండకూడనటువంటి పదార్థాలను పండించారు. అలాగే భూమి మీద వుండకూడనటువంటి జంతువులను కూడా తీసుకొచ్చారు. అలాగే చీమలను కూడా తీసుకొచ్చారు. శుక్రగ్రహం నుంచి మరోక పదార్థం కూడా తీసుకొని వచ్చారు. అది తేనె. మన ఉపనిషత్తులలో ఈ తేనె గురించి వివరంగా వున్నది. తేనటీగలు అన్ని కలసి రకరకాల పుష్పాల నుంచి సేకరించిన తేనె ఒక చోట చేర్చె విషయాన్ని **'మధువిద్య'**గా చెప్పారు. ఆ మాతృమూర్తి గోధుమలను కడిగిన తరువాత వాటిని ఎండబెట్టి చేటలో చెరిగింది. అప్పుడు ఆ గోధుల నుంచి వచ్చిన పొట్టు ఆకాశంలోకి ఎగిరి నక్షాత్రాలుగా మారినవి. ఈ కల జ్యోతిర్విజ్ఞానానికి, సౌరమండలములోని నక్షత్రాలకు, సూర్యునకు, గ్రహాలకు మన శరీరంలో

మూలాధారంనుంచి, సహస్రారం వరకు జరిగే మార్పులకు సంబంధించిన జ్ఞానాన్ని సూచిస్తుంది.

**మాష్టరుగారి వివరణ:–** రెండు విషయాలను ఈ కల సూచిస్తుంది. ఒకవైపు చీమలు మరోక వైపు తేనెటీగలు వున్నాయి. మరి ఈ చీమలంటే ఏమిటో, తేనెటీగలంటే ఏమిటో అనేది మీరు అర్థచేసుకోవాలి. వాటి అంతరార్థ దానిలోనే వున్నది. అందులో రహస్య మేమిలేదు. ఇందులో చీమ అనేదానికి అర్థ ఏమిటంటే– మీరు ఏదో ఒక ప్రదేశానికి వెళ్ళాలనుకుని కార్గో విమానంలో ప్రయాణం చేస్తున్నారు. నేను ఆ మధ్య డిస్కవరీ ఛానల్‌లో చూచినది చెప్తున్నాను. కార్గో ప్లేన్స్ అంటే సామాను చేరవేసేవి. అవి చాలా సార్లు దూరప్రయాణం చేయవల్సి వుటుంది. అందుచేత దానికి చాలా ఇంధనం ఖర్చు అవుతుంది కనుక దగ్గర దారి ఎటు అనే విషయం తెలుసుకోడానికి ఎవర్ని అడుగుతారో తెలుసా? చీమల్ని అడుగుతారు! చీమలకు ఆ శక్తి వున్నది. కనుకనే అవి ప్రయాణం చేసే ప్రదేశాలు చాలా దూరాలున్నా తక్కువ సమయంలో చాలా వేగంగా ప్రయాణం చేస్తూంటాయి. దానికి సైంటిఫిక్‌గా కూడా ప్రూఫ్ వున్నది. మరి తేనెటీగలు ఏం చేస్తాయి? ఈ తేనటీగలు అన్ని కలసి ఎక్కడికో వెళ్ళి, రకరకాల పుష్పాల నుంచి సేకరించిన తెచ్చిన తేనె నంతా ఒక చోట చేరుస్తాయి. అవిధంగా ఈ నారాకోడురులో ఈ 9రోజుల సాధనలలో విషయాలన్నీ మనం గ్రహించి, ప్రోగుచేసుకోవాలి. ఇక్కడే ఎందుకు? ఇక్కడ గురువుగారితో లింక్ వున్నది కనుక. మీరు షార్ట్‌కట్స్‌ని అని ఎక్కడో పెట్టుకోకుండా ఈ సాధలన్ని ఈ నారాకోడురులో చేసుకోండి. ఇక్కడ తప్పితే మరి ఎక్కడా మీకు రిజల్ట్ రాదు. ఇవ్వన్నీ ఆ మాతృమూర్తి గర్భిణిగా వున్నప్పుడు, ఆ తొమ్మిది నెలలో వచ్చిన కలలోని సంఘటలు. మరి మీకు ఆ తొమ్మిది నెలలో ఏవేవి జరుగుతాయో భగవంతునికి తెలియాలి. వాటిని కరెక్ట్ చేసుకోండి.! మీకు ఒక విషయం తెలుసా? ప్రద్యున్ముడు పుట్టడానికి ముందు శ్రీ కృష్ణుడు, రుక్మిణి 12సంవత్సరాల పాటు తపస్సు చేసిన తరువాతనే ప్రద్యున్ముడుకి జన్మనిచ్చారు. అందుచేత శ్రీకృష్ణుడి లాంటి వారికే సాధనలు చేయక తప్పలేదు. మరి మీరు అలాంటి తపస్సులు, సాధనలు ఏవైనా చేశారా?

**ఐదవనెల కలలో:– ఆమె భూమిలోపల నుండి, నీటిలో నుండి పైకి వస్తున్న ఒక ధ్వనిని కలలో విన్నారు. ఆమె ఆ కలలోనే ఈ గానము మమతానురాగాల గీతమా లేక భగవంతుని శరీరము నుండి వస్తున్న గానమా అని అనుకున్నారు. అంతే కాక కస్తూరి మృగానికి తన నాభినుండి కస్తూరి వానన వచ్చినట్లుగా ఆమెకు అనుభూతి కల్గింది. కలలో నుంచి మెలుకువ వచ్చిన తరువాత కడా తన శరీరం నుండి కస్తూరి వానన వస్తున్న అనుభూతి కొనసాగింది.**

**పరివ్రాజకుని వివరణ:–**ఈ సమస్త సృష్టిలో ఏదోక కణనుంచి ధ్వని వస్తున్నది. తరువాత సుగంధాలు వస్తున్నాయి. సృష్టి మొత్తము ఓంకార ప్రణవంలో నుంచి వచ్చినది అని ఆధ్యాత్మిక విద్య చెప్తున్నది. ఐదవ రోజు సాధన శబ్దవిజ్ఞానం మీద అధారపడి వుంటుంది. శబ్దము యొక్క పరా పశ్యతి, మధ్యమా, వైఖరి నుంచి ఐదవ నెలలో పదార్థము అంటే భౌతిక స్వరూపము అనగా పదము+ అర్థము = పదార్థముగా మారే ప్రక్రియ మొదలవుతుంది. అదే ప్రపంచము. ఈ జ్ఞానానికి సంబంధించినది భగవద్గీత 8వఅధ్యాయం అక్షరపరబ్రహ్మయోగంలో తెలుపుతుంది. జీవుడు తన అంతిమ దశలో ఏమి తలుచుకుంటూ మరణిస్తాడో, మరల జన్మించినప్పుడు అదే చింతతో ఈ భూమి మీదకు వస్తాడు. అనేనానుడి సనాతనమైన, శాశ్వతమైన సత్యము. పదార్థము యొక్క శబ్దము పట్టుకోగలిగితే– చేతి ఐదువ్రేళ్ళలో ప్రవహించే ఐదు ప్రాణాలు ద్వారా పదార్థమును మార్చవచ్చునని పతంజలి యోగ సూత్రాలలో చెప్పబడుతున్నది.

**మాష్టరుగారి వివరణ:–** మీకు ఏదైన తీరని సమస్యలను ఈ ఐదు వ్రేళ్ళల్లో వున్న ఐదు ముద్రలతోనే పోగుట్టుకోవచ్చును.

**ఆరవనెలలో:- ఆమెకు హిమాలయాలలోని మానస సరోవరంలో నుండి ఒక హంస ఎగురతూ వస్తున్నట్లుగా కలలో కనిపడింది. మెలుకువ వచ్చిన తరువాత ఆమెకు తన గర్భములో హంస రెక్కలు కదులుతున్న అనుభూతి కలిగినది.**

**పరివ్రాజకుని వివరణ:–** నవరాత్రి సాధనలోని ఆరవరోజు చేయవలసిన సాధన ఇది. ఆమెకు ఆరవనెలలో వచ్చిన కల ఏమిటి? హిమాలయాలలోని మానస సరోవరంలో నుండి ఒక హంస ఎగురతూ వస్తున్నట్లుగా కలలో కనిపడింది. మెలుకువ వచ్చిన తరువాత ఆమెకు తన గర్భములో హంస రెక్కలు కదులుతున్న అనుభూతి కలిగినది. జగద్గురు నవరాత్రులలో సాధన మొత్తం శ్వాస ప్రక్రియేగా. అదే గాయత్రి ఉపాసన. దానినే అజపా గాయత్రి అని, భగవద్గీతలో రాజవిద్య–రాజగుహ్యాయోగము అని కూడా అంటారు. మనస్సు ఆవిర్భవించాకే శ్వాస ఆవిర్భవిస్తుంది అనే రహస్యం అర్థంచేసుకోవాలి. ప్రాణాయామ ప్రక్రియ మొత్తం శ్వాసను నియంత్రించడం ద్వారా మనస్సును అదుపులోనికి తెచ్చుకొనుట. ప్రాణాయామ సాధన పరాకాష్టగా కుంభకం లభిస్తుంది. ఆ స్థితిలో మనస్సు వుండదు. కాని సాధకుడుంటాడు.

**మాష్టరుగారి వివరణ:– అ**ర్థమయ్యింది కదా? మీరు చేసే సాధన ఇదే. దానిననే సోఽహం సాధన అని హంస, శ్వాస సాధనలు అని కూడా అంటారు. వెళ్ళివెళ్ళి ఈసాధన మొత్తం “మానససరోవరం”తో లింక్ప్ అయివున్నది.

**ఏడవ నెలలో:- సూర్యమండలంలో నుండి ఒక కొబ్బరికాయ వచ్చి, ఈమె కొంగులో పడినట్లు, ఇంటి గుమ్మం వద్ద మనుష్యులు పెద్ద గుంపులుగా వచ్చి నిలబడినట్లుగా కనపడింది.**

**పరివ్రాజకుని వివరణ:–**అంటే కోట్లమందికి ఈ సూర్యకిరణ విజ్ఞానాన్ని నేర్పే సమయ మాసన్నమైనదని అర్థము. అదే గాయత్రి మంత్రాన్ని సార్వజనీకం చేయటం. ఏడవరోజు గాయత్రి మహావిజ్ఞాన్ మూడు భాగాలను అధ్యాయనం చేయ్యాలి.

**మాష్టరుగారి వివరణ:–** ఈ సూర్యవిజ్ఞాన్ నేర్చుకోడానికి షుమారు 1000మంది సాధకులు ఇక్కడకు వచ్చి, ఈ విద్యను నేర్చుకోవాలి.

**ఎనిమిదవ నెల:–** ఈ కలలో ఆమెకు అంతర్దృష్టి లభించినది. అందులో ఆమె ఆ పిల్లవానికి తొడగడానికి ఒక బట్టను కాంతి కిరణములతో నేస్తున్నట్లుగా కల వచ్చింది. ఆ బట్టను నేస్తుంటే ఆమెకు ఇది నిజంగా జరుగుతున్నట్లు, ఆ వస్త్రము నిజమైనదని అనిపించింది. అంతేకాక సూర్య–చంద్ర కిరాణాలతో ఈ బట్ట నేయుటకు కూడా సరిరావని అనిపించింది.

**పరివ్రాజకుని వివరణ:–:–**ఇది చైతన్య క్రియా యోగాని సంబంధించిన సాధన. ఈ పుస్తకాన్ని చదవడానికి మనకు షుమారు 20, నుంచి 30నిముషాలు పాటు సమయపట్టవచ్చు. మీరు ఆ పుస్తకాన్ని చదివి, దానిలో వున్న మానసిక స్థితిని అవగాహన చేసుకోండి. ఇది లిలితా సహస్రనామావళికి ఒక సంవత్సరం పాటు సాధన ఇవ్వబడినది. ఇటు చంద్రుడు అటు సూర్యుడు కలిసిన అల్లిక. అంటే గురుదేవుల యొక్క మాతృశ్రీ ఎనిమిదవ నెల కలలో అల్లిన అక్షర మాలిక. సుపర్ణ సూక్తము. దీనినే అనుగ్రహమాలా మంత్రంగా అష్టమినాటి రాత్రి కాకివాయిలో మనకు అందజేయబడినది. అటు గాయత్రి ఇటు శ్రీవిద్యలు కలిసి **ఓం భూర్భువ: స్వ:**

**హ్రీం, శ్రీం, క్లీం, తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్। హ్రీం, శ్రీం, క్లీం, ఓం  క ఏ ఈ ల హ్రీం, హసక హల హ్రీం సకల శ్రీం।** ఇది సూర్య–చంద్ర కిరణాల అల్లిక. అంటే గురుదేవుల మాతృమూర్తి ఎనిమిదో నెలలో దర్శించిన స్వప్నము యొక్క అక్షరమాలిక. అందుచేత పరిపూర్ణంగా ఆ జగద్గురువు అనుగ్రహం మనల్ని ఏ విధంగా నడిపిస్తున్నదో అనేది అర్థం చేసుకోండి.

**మాష్టరుగారి వివరణ:–** సుపర్ణ సూక్తంలో 52సూక్తాలున్నాయి. అంటే 52వారాలు అంటే ఒక సంవత్సరం. పగలు సూర్యుడు వస్తాడు, రాత్రి చంద్రుడు వస్తాడు. ఇటు  సూర్యుడు అటు చంద్రుడు కలిసిన అల్లిక (కలియిక). అంటే రాత్రి పగలుల కలయిక. ఇది ఎలా జరుగుతుంది. మీ జీవితాలలో ఈ సాధనను ఎలా ఉపయోగించుకోవాలి అనేది మీరు ఇక్కడ నేర్చుకోవాలి.

**మెల్లమెల్లగా తొమ్మిదవ నెల వచ్చింది.  ఈ నెలలో కూడా ఆమె ఒక స్వప్నాన్ని చూచినది. అందులో ఆమె, తన గర్భస్థ శిశువుకు తలవంచి నమస్కరిస్తున్నట్లుగా కనపడింది. శ్రీమతి దాన కుంవరీదేవికి తన గర్భంలో వున్నది తన వాడు కాదు, పరాయువాడు కాదు, అతడు చెలించని యోగి, సదాశివుడు, సంస్కృతీ పురుషుడు, కొద్దికాలం పాటు తన గర్భాన్ని ధన్యం చేయడానికి దిగివచ్చాడని అనిపించడం మొదలుపెట్టింది. కలలోనే గాలుల హోరులో**

**యదాయదాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత।**
**అభ్యుదాత్థానమధర్మస్య తదాత్మానాం సృజామ్యహమ్॥**

**(భగవద్గీత 4అధ్యాయం 7)**

అను చరణం ప్రతిధ్వని వినగలిగింది.

**పరివ్రాజకుని వివరణ:–**అంటే ఈ సంపూర్ణ సృష్టి మళ్ళీ ఒక చక్రీయ క్రమంలో ఎక్కడికి వస్తుంది? నువ్వే అది. అంటే సోఽహం తత్వమసి ఇది శ్రీరామకృష్ణ పరమ హంస సన్యాసాశ్రమంలో సాధించిన ప్రక్రియ. తరువాత వానప్రస్థ, గృహస్థ, బ్రహ్మచర్య ఆశ్రమ ఈ త్రిపుటిని ఈ భూమిమీద దింపవలసిన చేతనత్వముతో తల్లి గర్భంలో ప్రవేశించినపుడు తల్లికి చేయవలసినటువంటి తొమ్మిది నెలల సంస్కారములు. ఈ సంస్కారాలను మనం పరివ్రాజకులుగా ప్రపంచానికి అందచేయాలి. దానికి కావలసిన శక్తి కూడా ఎలా పొందాలో అనేది కూడా గురుదేవుల యొక్క జీవితంలో మనకు తెలుస్తుంది.

**---జై గురుదేవ్--- కె. సరోజినిదేవి ఒంగోలు.**